జాతీయ వార్తను
ఈ-పేపర్‌లోనూ,
డబ్ల్యుడబ్ల్యుడబ్ల్యు.జాతీయవార్త.
కామ్‌లో కూడా వీక్షించవచ్చు.
epaper:jatheeyavaartha.com
www.jatheeyavaartha.com

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక

చదవండి.. చదివించండి..
జాతీయ వార్త
తెలుగు దినపత్రిక
మా పత్రిక అభివృద్ధికి పాఠకులు, శ్రేయోభిలాషులు, మిత్రులు, అధికారులు సహకరించాలని మనవి. మీమీ మండలాల్లో ఏమైనా సమస్యలు ఉన్నాయా.. ఎవరైనా ఇబ్బందులు పెడుతున్నారా.. అయితే వాటిని మా దృష్టికి తీసుకురండి.. వాటిని జాతీయ వార్త తెలుగు దిన పత్రిక ద్వారా ప్రచురించి మీ సమస్యలను రాజకీయ నాయకులు, అధికారుల దృష్టికి వెళతాం - ఎడిటర్, ఫోన్: 9963063761
epaper:jatheeyavaartha.com www.jatheeyavaartha.com

మంగళవారం | 9-07-2024 | శ్రీకాకుళం | సంపుటి: 2 సంచిక: 66 పేజీలు: 8 వెల : రూ.7

## ఉచిత ఇసుక కోసం..
# రోజంతా నిరీక్షణ



* జిల్లాలో ఉచిత ఇసుక అమ్మకాలు ప్రారంభం
* అంగూరులో ఒక ట్రాక్టర్ ఇసుక తరలింపు
* టెక్కలిలో ప్రారంభం కాని ఇసుక అమ్మకాలు
* జీవో విడుదల కావడంలో జాప్యం
* అసహనం వ్యక్తం చేసిన భవన నిర్మాణదారులు, ట్రాక్టర్ డ్రైవర్లు, యజమానులు

**శ్రీకాకుళం, జులై 8 (వార్త):** నూతన ఇసుక విధానం పేరుతో ఇసుక స్టాక్ పాయింట్ నుంచి ఉచితంగా ఇసుకను పంపిణీ చేస్తామంటూ రాష్ట్ర ప్రభుత్వం చేసిన ప్రకటనలతో, కొత్తూరు, టెక్కలి చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన ట్రాక్టర్ల యాజమానులు, కార్మికులు సోమవారం ఉదయం 6 గంటలకే ఇసుక స్టాక్ పాయింట్ వద్దకు చేరుకున్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం నుంచి ఉచిత ఇసుక విధానంపై ఉత్తర్వులు జారీ చేయడంలో ఆలస్యం కావడంతో ఇసుక కోసం డిపోల ఎదుట నిరీక్షించాల్సి వచ్చింది. దీంతో రోడ్డుపై కిలోమీటర్ల మేర వందలాది ట్రాక్టర్లు బారులు దీరాయి. జిల్లాలో టెక్కలి, అంగూరులలో మాత్రమే ఇసుక డిపోలు ఉన్నాయి. ఈ రెండు డిపోల్లో 62 వేల టన్నుల ఇసుక ప్రస్తుతం అందుబాటులో ఉంది. టన్ను ఇసుక కేవలం రూ.340 మాత్రమే అని అధికార యంత్రాంగం ప్రకటించింది. కొత్తూరు మండలం అంగూరులో పాతపట్నం ఎమ్మెల్యే మామిడి గోవిందరావు ఇసుక విక్రయాన్ని ప్రారంభించారు. కేవలం ఒక ట్రాక్టర్ ఇసుకను మాత్రమే విక్రయించారు. ఇక టెక్కలి డిపో నుంచి ఇసుక విక్రయాలు జరగలేదు. ఉదయం నుంచి పడిగాపులు కాసిన వారంతా ఉసూరుమంటూ వెనుదిరిగారు. మంగళవారం నుంచి పూర్తిస్థాయిలో విక్రయాలు జరుగుతాయ'ని భూగర్భవనరుల శాఖాధికారులు వెల్లడించారు. కాగా, ఉచితమంటూనే టన్ను ఇసుక రూ.340కు పంపిణీ చేయడాన్ని కొందరు చర్చించుకుంటున్నారు.

### అక్రమ తవ్వకాలు షురూ..

జిల్లాలోని నాగావళి, వంశధార, బహుదా నదీతీర ప్రాంతాల్లో ఇసుక తవ్వకాలు జోరుగా సాగుతున్నాయి. ఇసుకను రీచ్‌ల నుంచి ఎవరైనా తవ్వితే కేసులు పెడతామని జిల్లా యంత్రాంగం చేసిన హెచ్చరికను అధికార, ప్రతిపక్ష పార్టీలు పెడచెవిన పెడుతున్నారు. అధికార పక్షానికి చెందిన కొందరు సిండికేట్‌గా మారి ఇసుకను యంత్రాలతో తవ్వేసి రాత్రివేళ గుట్టుగా తరలించేసి కాసులు చేసుకుంటున్నారు. ఎవరైనా ఇదేంటని నిలదీస్తే ప్రభుత్వం మాదని.. ఇబ్బందులు పడతావని హెచ్చరికలు చేస్తుండడంతో నిలదీసిన వారు మౌనం దాలుస్తున్నారు. సంబంధిత అధికారులు సైతం మనకెందుకులే గొడవ అనుకుని చూసీచూడనట్టు వదిలేస్తున్నారు. గతంలో ఉన్న అన్ని రీచ్‌ల ద్వారా ఇసుక అక్రమ తవ్వకాల దందా ప్రారంభమైంది.



# మహానేత.. వైఎస్ఆర్

* కలిసికట్టుగా పని చేసి కార్యకర్తలకు అండగా ఉందాం
* టీడీపీది అరాచక పాలన
* దాడులు చేస్తే ప్రతిదాడులకు వెనుకాడం
* వైసీపీ శ్రీకాకుళం జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్
* జిల్లావ్యాప్తంగా ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**శ్రీకాకుళం, జులై 8 (వార్త):** జిల్లావ్యాప్తంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ విగ్రహానికి, చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. శ్రీకాకుళం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ అధ్యక్షుడు, మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలు జరిగాయి. ముందుగా పార్టీ కార్యాలయం నుంచి ఏడు రోడ్లకు జంక్షన్ వరకూ వైసీపీ శ్రేణులు ర్యాలీ నిర్వహించారు. వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేశారు. అనంతరం ధర్మాన మాట్లాడుతూ అందరం కలిసి కట్టుగా పనిచేసి... వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ... కార్యకర్తలను కాపాడుకుందామన్నారు. తెలుగుదేశం పార్టీ అరాచక పాలన చేస్తుందని విమర్శించారు. వైయస్సార్ కార్యకర్తలపై దాడులు చేస్తే కార్యక్రమంలో నాయకులు పేరాడ తిలక్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ మెంటాడ పద్మావతి, కళింగ కోమటి కార్పొరేషన్ మాజీ చైర్మన్ అంధవరపు సూరిబాబు, డీసీసీబీ మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు తోపాటు పలువురు ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఎరువుల వ్యాపారుల్లో గుబులు



* దాడులు చేస్తున్న విజిలెన్స్ అధికారులు
* ముందస్తు సమాచారంతో దుకాణాలు తెరవని వ్యాపారులు
* కొందరు చాటుమాటున అమ్మకాలు
* కంచిలిలో ఎరువుల షాప్‌నకు షోకాజ్
* నరసన్నపేటలో 8లక్షల ఎరువులు, పురుగుమందులు స్వాధీనం

**జలుమూరు, జులై 8 (వార్త):** జిల్లాలోని ఎరువులు, పురుగుల మందుల షాపులపై విజిలెన్స్ అధికారులు ఆకస్మిక దాడులు చేస్తున్నారు. దుకాణాల్లో రికార్డులు, స్టాక్ వివరాలను తనిఖీ చేస్తున్నారు. ఎటువంటి పత్రాలు లేకుండా అమ్మకాలు చేస్తున్న పురుగు మందులు, ఎరువులను స్వాధీనం చేసుకోవడమే గాకుండా షోకాజ్ నోటీసులు అప్పటికప్పుడు ఇస్తున్నారు. దీంతో షాపుల యజమానులు బెంబేలెత్తిపోతున్నారు. కొందరు షాపులను మూసివేస్తుంటే.. మరికొందరు చాటుమాటున షాపులు తెరిచి విక్రయాలు చేస్తున్నారు. ఆదివారం నరసన్నపేటలోని రెండు ఎరువుల దుకాణాల్లో విజిలెన్స్ డీఎస్పీ ఎస్. కిరణ్‌కుమార్, వ్యవసాయాధికారులు తనిఖీ చేశారు. ఎటువంటి పత్రాలు లేకుంటా షాపుల్లో నిల్వ చేసిన రూ.8.01 లక్షల విలువైన ఎరువులు, పురుగుమందులను స్వాధీనం చేసుకున్నారు. సోమవారం కంచిలిలోని భగవాన్ గుప్తా అండ్‌కో దుకాణాన్ని విజిలెన్స్ అధికారులు తనిఖీ చేశారు. అమ్మకాల నిర్వహణలో లోపాలు గుర్తించి షోకాజ్ నోటీసులు జారీ చేశారు. రూ.29,62,545 విలువ చేసే 13.5టన్నుల ఎరువులను, రూ.7,35,000 విలువ చేసే 2250లీటర్ల పురుగు మందులను తక్షణమే అమ్మకాలు నిలిపివేయాలని ఆదేశించారు. ఎరువులు, పురుగు మందులు రైతులకు అమ్మకాలు జరిపే విధానంలో లోపాలన్నీ వెంటనే సవరించాలని స్థానిక వ్యవసాయాధికారులకు కోరారు. దీని పర్యవేక్షణ బాధ్యత సోంపేట ఏడీఏ తీసుకోవాని తెలిపారు. విజిలెన్స్ అధికారులు దాడులు చేస్తున్నారన్న వార్త తెలియగానే జిల్లాలోని పలు దుకాణాలు మూతపడ్డాయి. ఎప్పుడు ఎవరి మీద దాడులు చేస్తారో అన్న భయాందోళనలో ఉన్నారు. అనధికారిక నిల్వలను వేరే ప్రాంతాలకు తరలిస్తున్నారు. రికార్డులు సక్రమంగా ఉండేటట్టు అప్పటికప్పుడు సరిచేస్తున్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## మాకివలసలో భూముల పరిశీలన

**జలుమూరు, జులై 8 (వార్త):** మర్రివలస పంచాయతీ మాకివలస గ్రామం వద్ద భూములను శ్రీకాకుళం ఆర్డీవో రంగయ్య పరిశీలించారు. గిరిజనుల భూములను సంరక్షించాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వాబ యోగి ఇచ్చిన ఫిర్యాదు మేరకు గ్రామానికి వచ్చి భూముల వివరాలు అడిగి తెలుసుకున్నారు. దస్త్రాల ప్రకారం అంతా జిరాయితీ భూములని, ఎటువంటి ఆధారాలు ఉన్నా తమ వద్దకు మంగళవారం తీసుకురావాలన్నారు.

### తెలుగు ప్రజల మదిలో..
# చెరగని సంతకం.. వైఎస్ఆర్

*** మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం * ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు**



**ఆమదాలవలస, జులై 8 (వార్త):** తెలుగు ప్రజల గుండెల్లో వెలుగు కిరణమై శాశ్వత స్థానాన్ని అందుకున్న మహనీయుడు స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ స్పీకర్ తమ్మినేని సీతారాం అన్నారు. సోమవారం ఆమదాలవలస పట్టణంలో వైయస్సార్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ఆర్ విగ్రహానికి పార్టీ శ్రేణులతో కలసి పూల మాలలువేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఉభయ తెలుగు రాష్ట్రాల్లో ప్రజలు ఎప్పటికీ మరువలేని మహా గొప్ప వ్యక్తి రాజశేఖర్ రెడ్డి అని అన్నారు. ప్రతి పేదవాడి కన్నీళ్లను తుడిచిన మహనీయుడన్నారు. పేదలన్నా, రైతులన్నా ఆయనకెందుకో ఎనలేని ప్రేమ ఉండేదన్నారు. ప్రాజెక్టులు నిర్మించాలని, రైతులకు సాగునీరు అందించాలనే అభిలాష ఉండేదన్నారు. అదే రాజశేఖర్ రెడ్డికి అధికారాన్ని కట్ట బెట్టిందన్నారు. వైయస్సార్ పాదయాత్ర ప్రజల హృదయాలకు దగ్గర చేసిందన్నారు. ఇచ్చిన మాటకు కట్టుబడి, ఇచ్చిన హామీని ప్రమాణ స్వీకార సభలోనే ఉచిత విద్యుత్ ఫైల్ పై సంతకం పెట్టి కొత్త చరిత్రకు శ్రీకారం చుట్టారన్నారు. రాజశేఖర్ రెడ్డి హయాంలో ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేసి రైతుల జీవితాల్లో ఆనందాన్ని కురిపించారన్నారు. ఆరోగ్యశ్రీ పథకం ప్రవేశపెట్టి పేదవాడు కూడా ధైర్యంగా పెద్దపెద్ద కార్పొరేట్ హాస్పిటల్స్‌లోకి అడుగుపెట్టి వైద్యం చేసుకునే భాగ్యాన్ని కలిగించారన్నారు. దీనివల్ల ప్రతి పేద వాడి హృదయంలోనూ రాజశేఖర్ రెడ్డి ఒక ఆరని జ్యోతిలా మిగిలిపోయారన్నారు. కార్యక్రమంలో నాలుగు మండలాలు, మున్సిపాలిటీకి చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహనీయుని సేవలు మరువలేం

**మందస, జులై 8 (వార్త):** ఎన్నో కుటుంబాల్లో వెలుగులు నింపావు.. ఎందరినో ఆదుకున్నావు.. అభివ ద్ధికి చిరునామాగా నిలిచావు. మా మధ్యలో నీవు లేకపోయినా, నిన్ను ఎన్నడూ మరువలేమంటూ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు మండలంలో పలు చోట్ల వైఎస్సార్ విగ్రహాల వద్ద ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో వారు మాట్లాడుతూ పేదలకు వైఎస్సార్ దేవుడని కొనియాడారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టి, పేద ప్రజల బతుకుల్లో వెలుగులు నింపిన రారాజు అని అన్నారు. డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 2004లో ముఖ్యమంత్రి అయిన తర్వాత రెండు రాష్ట్రాలు కలిసి ఉండేటప్పుడు ఈ రాష్ట్ర ప్రజల హృదయాల్లో నిలిచే విధంగా అనేక సంక్షేమ పథకాలు పెట్టి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రతిపక్ష నాయకుడిగా రంగారెడ్డి జిల్లా నుండి ఇచ్ఛాపురం వరకు పాదయాత్ర చేసి పాదయాత్రలో ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ ఇబ్బందులు పడుతున్న ప్రజల సమస్యలు తెలుసుకుని ఒకసారి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించండని ప్రజలకి కోరడం జరిగిందన్నారు. ముఖ్యమంత్రిగా అవకాశం కల్పించిన వెంటనే ఈ రాష్ట్ర ప్రజలు కొరకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టి డ్వాక్రా రుణమాఫీ గాని, ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల కొరకు అనేక సంక్షేమ పథకాలు చేపట్టారన్నారు. రాజశేఖరరెడ్డి ఆశయసాధనకు కృషి చేస్తామన్నారు. కార్యక్రమాల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, అభిమానులు పాల్గొన్నారు.



## బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్సార్



**పలాస, జులై 8(వార్త):** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి వైయస్ రాజశేఖర్ రెడ్డి అని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. కాశీబుగ్గ సంత మైదానంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కాశీబుగ్గ కిడ్నీ ఆసుపత్రి వద్ద వైఎస్ఆర్ విగ్ర హానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బోర బుజ్జి, మీసాల సురేష్ బాబు, ఎంపీపీ ప్రతినిధి ఉంగ సాయికృష్ణ, మాజీ పిఎసిఎస్ అధ్యక్షుడు పైల వెంకటరావు చిట్టి, మాజీ ఎంపీపీ బత్తిన హేమేశ్వరరావు, మొదలవలస మన్మధరావు, సర్పంచుల సంఘం అధ్యక్షుడు కొర్ల సంతోష్, దువ్వాడ రవి కుమార్, చింతాడ మాధవరావు, కొర్ల మురళీకృష్ణ చౌదరి, రోణంకి శ్రీనివాసరావు, సనపల సింహాచలం, బెల్లాల శ్రీనివాసరావు, దుర్గా శంకర్ పండా, బమ్మిడి దుర్యోధన తదితరులు పాల్గొన్నారు.




## గిరిజన సంక్షేమ పాఠశాలల్లో
# సమస్యలు పరిష్కరించండి

**మందస, జులై8 (వార్త):** గిరిజన సంక్షేమ పాఠశాలలో సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ఏపీటీయఫ్ మందస మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు సవర కిరణ్ కుమార్, క.రి. సుందర రావు కోరారు. మందస మండలంలో గల గిరిజన ఆశ్రమ పాఠశాలలను వారు సందర్శించారు. గిరిజన సంక్షేమ పాఠశాలల్లో రెగ్యులర్ ప్రాతిపదికన వార్డెన్ పోస్టుల్ని భర్తీ చేయాలని, అలా చేయకుండా సదరు పాఠశాలల్లోని బోధనా సిబ్బందికి ఆ బాధ్యతలు అప్పగించడంతో, బోధనలో అనేక ఆటంకాలు ఏర్పడుతున్నాయన్నారు. అదేవిధంగా ప్రతీ ఆశ్రమ పాఠశాలకు ఒక రెగ్యులర్ ఏఎన్ఎంని కూడా నియమించాలని, ఆశ్రమ పాఠశాలల్లో పనిచేసిన సీఆర్‌టీలను రెన్యువల్ చేయాలని, ప్రభుత్వం చేపడుతున్న అన్ని శిక్షణా, ఇతర కార్యక్రమాల్లో ప్రభుత్వ, జిల్లా పరిషత్ యాజమాన్యాలతో పాటుగా గిరిజన సంక్షేమ పాఠశాలల ఉపాధ్యాయులకి కూడా అవకాశం కల్పించాలని ఏపీటీఎఫ్ నాయకులు తెలిపారు. ఆయా ఉపాధ్యాయులు సమస్యలు సేకరణలో భాగంగా ఇటీవల మందస, కిల్లోయికోలనీ, బుడంబో గిరిజన సంక్షేమ పాఠశాలలను సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఏపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు గవ్వ భీమారావు, కార్యవర్గ సభ్యులు ఎన్.కరుణాకర్, డి.వైకుంఠరావు, కె.జగదీశ్వరరావు, ఎస్.కె. హమీద్, ఎం.చిత్రసేను, ఎస్.సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## బాడను పరామర్శించిన మాజీ మంత్రి సీదిరి



**మందస, జులై 8 (వార్త):** పితాతొళి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకుడు బాడ జగన్నాయకులను మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు పరామర్శించారు. ఇటీవల జగన్నాయకులు కంటికి శస్త్ర చికిత్స చేయించుకోగా.. ఆయన ఆరోగ్య పరిస్థితులను అప్పలరాజు అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయనతో పాటు మాజీ ఎంపీపీ బత్తిని హేమేశ్వరరావు, వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నాయకులు చింతాడ మాధవరావు, అంబటి ఆనందరావు, శిష్టు గోపి, దున్న సత్యం, వాయలపల్లి లక్ష్మణరావు, సనపల సింహాచలం, బల్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## లైన్‌మ్యాన్ రామస్వామికి సన్మానం

**ఆమదాలవలస, జులై 8 (వార్త):** ప్రభుత్వ ఉద్యోగి తన విధులను సక్రమంగా నిర్వహిస్తే తగిన గుర్తింపు లభిస్తుందని అక్కులపేట సర్పంచ్, మండల సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు బొడ్డేపల్లి గౌరీపతి అన్నారు. అక్కులపేట గ్రామ పంచాయతీలో విధులు నిర్వహిస్తున్న లైన్‌మ్యాన్ మీసాల రామస్వామికి ఉత్తమ లైన్‌మ్యాన్‌గా ఇటీవల డిల్లీలో అవార్డు అందుకున్న సందర్భంగా అక్కులపేట గ్రామ పెద్దలంతా కలిసి సోమవారం సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యుత్‌శాఖలో డిల్లీలో అవార్డు అందుకోవడంపై రామస్వామిని అభినందించారు. దేశ రాజధానిలో సిక్కోలు వాసి అవార్డు పొందడం ఎంతో గర్వకారణమన్నారు. విద్యుత్ సమస్యలు పరిష్కారంలో ఉత్తమ సేవలు అందించడం వల్లే ఈ అవార్డు వరించిందని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు తమ విధులను అంకిభావంతో పని చేస్తే ఇటువంటి గుర్తింపులు పొందవచ్చునన్నారు. చేసే పనిలో మంచిని వెతుకుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యోగి పనిచేయాలని సూచించారు. విద్యుత్‌శాఖలో లైన్‌మ్యాన్ పాత్ర ఎంతో కీలకమైనదని, అటువంటి ఈ శాఖలో ఉత్తమ అవార్డు రావడం పంచాయతీకే గర్వంగా భావించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రూరల్ లైన్‌ఇన్స్‌స్పెక్టర్ కె.శ్రీనివాసరావు, ఎంపీటీసీ ప్రతినిధి బొడ్డేపల్లి లక్ష్మీనారాయణ, మండల సర్వేయర్ బొడ్డేపల్లి గోపి, బీజేపీ నాయకులు చిన్నబాబు, పలువురు లైన్‌మ్యాన్‌లు, గ్రామస్థులు పాల్గొన్నారు.



# ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వైయస్సార్

**మాజీ డిప్యూటీ సీఎం ధర్మాన కృష్ణదాస్ పిలుపు**

**నరసన్నపేట, జులై 8 (వార్త):** తెలుగు ప్రజల గుండెల్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైస్ రాజశేఖరరెడ్డి చెరగని ముద్రను వేసారని, ఆయనకు సాధన కోసం ప్రతి ఒక్కరు కలిసి పని చేద్దామని మాజీ డిప్యూటీ సీఎం, జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ పేర్కొన్నారు. సోమవారం నరసన్నపేట నియోజకవర్గం కార్యాలయంలో వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో వైయస్సార్ పాలన ఒక స్వర్ణ యుగమని, నిరుపేద కుటుంబాల వారికి ఎన్నో సంక్షేమ పథకాలను అందించి దేవుడుగా మారారని అన్నారు. రాజన్న పాలనలో సిక్కోలు జిల్లా ఎంతగానో అభివృద్ధి చెందిందని, రిమ్స్, రూరల్ యూనివర్సిటీ, వంశధార పేజ్ 2, కరకట్టలు, వంతెనలు, ఎత్తిపోతలు వంటివి ఎంతో అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. వైయస్సార్ మరణాంతరం సంక్షేమ పాలనను కుమారుడు జగన్మోహన్ రెడ్డి కొనసాగించారని చెప్పుకొచ్చారు. అనంతరం నరసన్నపేట పట్టణంలో వైయస్సార్ జంక్షన్‌లో గల విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అలాగే వైయస్సార్ జయంతిని పురస్కరించుకుని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో యువ నాయకులు, పోలాకి జడ్పిటిసి డాక్టర్ ధర్మాన కృష్ణ చైతన్య, డిసిసిబి మాజీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, ఎంపీపీ ఆరంగి మురళీధర్, జెడ్పీటీసీ చింతు రామారావు, పోలాకి ఎంపీపీ ముద్దాడ బైరాగి నాయుడు, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పొన్నాన దాలినాయుడు, సుడా చైర్మన్ కోరాడ చంద్రభూషణ గుప్త, పొందర కార్పొరేషన్ చైర్మన్ రాజాపు అప్పన్న, నరసన్నపేట మేజర్ పంచాయతీ సర్పంచ్ బురెల్ల శంకర్, పట్టణ పార్టీ అధ్యక్షుడు పోట్నూరు సాయి ప్రసాద్, పట్టణ యువజన విభాగం అధ్యక్షుడు బుద్దల రాజశేఖర్, మండల మహిళా పార్టీ అధ్యక్షురాలు పుట్టా ఆదిలక్ష్మితోపాటు మండలంలోని సర్పంచులు ఎంపీటీసీలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం



## సీజనల్ వ్యాధులపై అప్రమత్తం

**జలుమూరు, జులై 8 (వార్త):** జలుమూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు సీహెచ్ వంశీకృష్ణ సోమవారం కేజీబీవీ వసతి గృహాన్ని సందర్శించారు. సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై విద్యార్థినులకు వివరించారు. పరిసరాలతో పాటు వ్యక్తిగత పారిశుధ్యం పాటించాలని సూచించారు. భోజనం చేసే ముందు, తర్వాత చేతులు శుభ్రం చేసుకోవాలన్నారు. ఎవరికైనా జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే ఉపాధ్యాయుల దృష్టికి తీసుకుళ్లాలన్నారు. ఆయన వెంట ఉపాధ్యాయులు, సిబ్బంది ఉన్నారు.

# హరిపురంలో ఎలక్ట్రికల్ షాపు దగ్ధం

*** సుమారు రూ.10లక్షల ఆస్థి నష్టం * దుండగుల దుశ్చర్యగా బాధితుని ఆరోపణ *పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు * సంఘటనాస్థలాన్ని సందర్శించిన మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు**

**మందస, జులై 8 (వార్త):** హరిపురంలో గల ఓ ఎలక్ట్రికల్ దుకాణం అగ్ని ప్రమాదంలో దగ్ధమైంది. హరిపురం సర్పంచ్ జగన్నాథపురం పురుషోత్తంనకు చెందిన శ్రీవెంకటదుర్గ ఎలక్ట్రికల్ షాపులో ఈ ప్రమాదం జరిగింది. కాగా, గుర్తు తెలియని వ్యక్తులు పెట్రోల్ పోసి నిప్పటించారని బాధితుడు, సర్పంచ్ పురుషోత్తం ఆరోపిస్తున్నారు. మందస అగ్నిమాపక కేంద్రం సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని, మంటలను అదుపు చేశారు. సుమారు రూ.10లక్షల విలువైన మోటార్లు, ఫ్యాన్లు, గ్రీజర్లు, కూలర్లు ఇతర సామాగ్రి మంటలో కాలిపోయాయి. పురుషోత్తం ఈ సంఘటనపై మందస పోలీసులకు ఫిర్యాదు చేశారు. వైఎస్ఆర్‌సీపీలో ముఖ్య నాయకుడిగా ఉన్నందుకే ఈ దుశ్చర్యకి పాల్పడి ఉంటారని సర్పంచ్ పురుషోత్తం అనుమానం వ్యక్తం చేశారు. హరిపురంలో జరిగిన అగ్ని ప్రమాద సంఘటనాస్థలాన్ని మాజీ మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఇటువంటి సంఘటనలతో కొత్త సంస్కృతికి నాంది




పలుకుతున్నాయన్నారు. గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రతిపక్ష నాయకులపై దుశ్చర్యలకు పాల్పడుతున్నారనని మండిపడ్డారు. పోలీసులు స్పందించి తక్షణం ఈ దుశ్చర్యకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.





## కేంద్రమంత్రిని కలిసిన జనసేన నాయకులు

**ఆమదాలవలస, జులై 8 (వార్త):** కేంద్రమంత్రి, శ్రీకాకుళం పార్లమెంట్ సభ్యుడు కింజరాపు రామ్మోహన్ నాయుడుని సోమవారం ఆమదావలస జనసేన నియోజవర్గ ఇంచార్జ్ పేడాడ రామ్మోహన్ రావు, మండల జనసేన నాయకుడు వీర గొట్టపు బాలమురళి శ్రీకాకుళంలో కేంద్రమంత్రి క్యాంప్ ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజవర్గంలో ఉన్న సమస్యలను కేంద్ర మంత్రికి రామ్మోహన్ నాయుడు వివరించారు. వంజంగిపేట గ్రామంలో త్రాగునీరు కోసం ఎన్నో ఏళ్లుగా ఇబ్బంది పడుతున్నామని వెంటనే జలజీవన్ మిషన్ ద్వారా వాటర్ ట్యాంకర్ నిర్మించి ప్రతి ఇంటికి త్రాగు నీరు అందించాలని వీర గొట్టపు బాలమురళి కోరారు. దీనికి కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడు సానుకూలంగా స్పందించారు.

## రైతుల అభివృద్ధే.. కూటమి ప్రభుత్వ ధ్యేయం



**బూర్జ, జులై 8(వార్త):** మండలంలోని కొల్లివలస పంచాయతీ పరిధిలోని సచివాలయంలో తెలుగుదేశం పార్టీ మండల ఉపాధ్యక్షుడు పిళ్ళా కన్నన్నాయుడు ఆధ్వర్యంలో ఖరీఫ్ సీజన్‌కి అవసరమైన ఎరువులతోపాటు విత్తనాలను రైతులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రైతుల అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తుందని తెలిపారు. ఇందుకోసమ అన్నదాత సుఖీభవ పేరుతో ఆంధ్రప్రదేశ్‌లో ప్రతీ రైతుకి ఖరీఫ్ సీజన్లో వ్యవసాయ పెట్టుబడుల కోసం అర్హులైన ప్రతి రైతుకు ఇరవై వేల రూపాయలు వారి ఖాతాలో నేరుగా జమ చేయనున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు మేడి ప్రసాదరావు నున్నగొప్పల వాసుదేవరావు సైరిగాపు ఆనందరావు, వ్యవసాయ శాఖ సిబ్బందితో పాటు రైతులు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్వాక్రా మహిళలు.. రుణాలు వినియోగించుకోండి



**మందస, జులై8(వార్త):** డ్వాక్రా మహిళలు రుణాలు సద్వినియోగ పరుచుకొని జీవన నైపుణ్యాలు పెంపొందించుకోవాలని మందస సెర్ప్ ఏపీఎం గౌడబ ప్రసాదరావు సూచించారు. వీవో షెడ్యూల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వివో పొదుపులు చిన్న సంఘాల గ్రేడింగ్ పెంచుకోవాలన్నారు. అంతర్గత అప్పులు ప్రతి సభ్యులు తీసుకోవాలని, సిఐఎఫ్, స్త్రీ నిధి ద్వారా తీసుకున్న డబ్బులతో జీవనోపాది కల్పించుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో సీసీలు కిషోర్, గణపతి, వివోఏ శారద, వివో, ఓబిలు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## జన సైనికుల నిలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే

**వీరఘట్టం, జులై8 (వార్త):** పార్వతీపురం ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర సోమవారం బొబ్బిలిలోని జన సైనికుల నిలయాన్ని సందర్శించి జనసేన పార్టీ రాష్ట్ర నిర్వహణ కార్యదర్శి బాబు పాలూరును అభినందించారు. ఎన్డీఏ కూటమి తరపున అపూర్వమైన గెలుపును సొంతం చేసుకున్న పార్వతీపురం శాసనసభ సభ్యుడు బోనెల విజయచంద్ర మొట్టమొదటిసారిగా విచ్చేయడంతో ఆయనకు అపూర్వ స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్వతీ పురం, బొబ్బిలి నియోజకవర్లో జనసేన పార్టీ శ్రేణులు ఎన్నికల్లో శక్తివంచన లేకుండా పని చేశారన్నారు. ఇకపై ప్రభుత్వం చేసే ప్రతి పనిలో జనసేన, తెలుగుదేశం కలిసే అడుగులు వేస్తాయన్నారు.



## లక్ష్మణరావు మృతి బాధాకరం



**ఆమదాలవలస, జులై 8(వార్త):** రాజకీయాల్లో చురుకుగా ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారంలో చొరవ చూపిస్తున్న బత్తుల లక్ష్మణరావు ఆకస్మిక మృతి బాధాకం మని, పార్టీకి నష్టమని ఎమ్మెల్యే కూన రవికుమార్ అన్నారు. వెదుళ్లవలస గ్రామానికి చెందిన బత్తుల లక్ష్మణరావు శనివారం మృతి చెందిన విషయం తెలిసిందే. ఎమ్మెల్యే రవి కుమార్ సోమవారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. పార్టీపరంగా ఆ కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఎటువంటి అవసరం ఉన్న కుటుంబ సభ్యులు తన వద్దకు రావాలని, గ్రామం తరపున మీ కుటుంబానికి ప్రాధాన్యత ఉంటుందని ఎమ్మెల్యే ధైర్యం చెప్పారు. పరామర్శించిన వారిలో వండాను ఉదయ్ కుమార్, మామిడి చిన్నారావు, తమ్మినేని అప్పన్న, గొండు రమణమూర్తి, కూన రమేష్ పాల్గొన్నారు.

## ఆలయ నిర్మాణానికి రూ.30వేలు వితరణ

**కంచిలి, జులై 8 (వార్త):** కత్తివరం గ్రామ దేవత ఆలయ నిర్మానానికి రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో 30 వేల రూపాయలును అందజేశారు. సోంపేట రోటరీ క్లబ్ పూర్వ అధ్యక్షుడు, డిస్టిక్ రీజినల్ పబ్లిక్ ఇమేజ్ చైర్మన్ డాక్టర్ శ్రీనివాసరావు సౌజన్యంతో రోటరీ న్యూబాడీ ఇన్సులేషన్ ముఖ్యఅతిథి ఎలెక్ట్ గవర్నర్ కళ్యాణ్ చక్రవర్తి చేతుల మీదుగా ఈ నగదును అందజేశారు. కార్యక్రమంలో గ్రామస్థులు బెందాళం శోభన్ బాబు, దుర్గాసి ధర్మారావు పాల్గొన్నారు.




## నిర్వాసితులకు సదుపాయాలు కల్పించండి

**పలాస, జులై 8 (వార్త):** ఆఫ్‌షోర్ నిర్వాసితుల కాలనీకు మౌలిక వసతులు ఏర్పాటు చేయాలని పలాస ఆర్డీవో భరత్ నాయక్ అధికారులను ఆదేశించారు. రామకృష్ణాపురం, గోపివల్లభాపురం గ్రామాల్లో సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. నిర్వాసితుల కాలనీ నుంచి ఫిర్యాదులు వస్తున్నాయని వాటికి పరిష్కారం చూపాలని తహశీల్దార్ ఎస్‌విఎస్ నాయుడు, ఎంపీడీవో మెట్ట వైకుంఠరావు, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ దుర్యోధన, ఆర్‌అండ్‌బి జేఈ విక్రం, పంచాయతీరాజ్ ఏఈ పార్వతిలను ఆదేశించారు.



# కేంద్ర మంత్రి దృష్టికి కంచిలి మండల సమస్యలు

**కంచిలి, జులై 8 (వార్త):** పౌర విమానయ శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడును కంచిలి మండల తెలుగుదేశం పార్టీ నాయకులు సోమవారం శ్రీకాకుళంలోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో కలిశారు. మండల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. వివిధ పంచాయతీల నాయకులతో పాటు శ్రీరాంపురం మాజీ సర్పంచ్ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ మాదిరి రామారావు తమ సమస్యలను వినతిపత్రం ద్వారా తెలియజేశారు. కంచిలి గ్రామం నుంచి గొల్ల కంచిలి, బురదపాడు, సామంత రామచంద్రపురం, కొత్తూరు గ్రామాలకు వెళ్లడానికి రైల్వే గేటు అడ్డుగా ఉండడం



గంటలు తరబడి వాహనచోదకులు ఇబ్బందుల పడుతున్నారని, అంపూరం గ్రామం వద్ద అండర్ బైపాస్ నిర్మించేలా చూడాలని కోరారు. పోలాకి పంచాయతీకి బీటీ రోడ్డు, వంశధార కాలువను బహుదా నదికి అనుసంధానం చేయాలని మరికొందరు కోరారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మద్దిల ఆనంద్, మద్దిల భాస్కరరావు, దుబ్బా రామయ్య, పిలక చిన్నబాబు, టీవీ రమణ, గుమ్మడి వెంకటరావు, జ్ఞానరావు, సనపల కామేషు, మర్రిపాటి పూర్ణ, పూర్ణ సాహు, సిద్దు, మురపాల ధర్మారావు తదితరులు పాల్గొన్నారు.

జాతీయ
# వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం





## మంత్రి సంధ్యారాణిని కలిసిన బాబు పాలురు

**వీరఘట్టం, జులై 8 (వార్త):** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గిరిజన, శిశు సంక్షేమ శాఖ మంత్రి గుమ్మిడి సంధ్యారాణిని సోమవారం జనసేన పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి బాబు పాలూరు సాలూరులోని తమ నివాసం వద్ద మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెకు పుష్ప గుచ్ఛమిచ్చి, దుశ్శాలువతో సత్కరించారు. ఆయన వెంట సాలూరు నియోజకవర్గం పీవోసి గేదెల రిషివర్ధన్, సాలూరు మండలాధ్యక్షుడు కురుహూరు శివకృష్ణ, పార్వతీపురం నియోజకవర్గం శతగ్ని మెంబర్ పోతల శివ శంకర్, బొబ్బిలి సోషల్ మీడియా ప్రతినిధి సాయి పాల్గొన్నారు.

# ఘనంగా వైఎస్ 75వ జయంతి వేడుకలు

**ఇచ్ఛాపురం, జులై 8 (వార్త):** దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు వైస్సార్సీపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్, నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ లొద్దపుట్టి, ఇచ్ఛాపురం మున్సిపాలిటి పరిధిలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు నర్తు రామారావు, మున్సిపల్ చైర్ పర్సన్ పిలక రాజ్యలక్ష్మి, ఎంపిపి బోర పుష్ప, జడ్పీటీసీ ఉప్పడ నారాయణమ్మ, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్‌లు ఉలాల దివ్య భారతి, లాభాల స్వర్ణమణి, సీడప్ మాజీ చైర్మన్ శాడి శ్యాం ప్రసాద్ రెడ్డి, పీఏసిఎస్ మాజీఅధ్యక్షుడు నర్తు నరేంద్ర యాదవ్, దేవరాజ్ సాహు, యన్ బాబురావు, టౌన్ పార్టీ అధ్యక్షుడు బలివాడ ప్రకాష్ పట్నాయక్, మండల పార్టీ అధ్యక్షులు పాతిర్ల రాజశేఖర్ రెడ్డి, కవిటి మండల పార్టీ అధ్యక్షులు కడియాల ప్రకాష్, రంపత్ని చిట్టిబాబు, కారంగి మోహన్ రావు, పిలక సంతు, సల్ల దేవరాజ్, చాట్ల తులసి దాస్ రెడ్డి, కాళ్ళ సత్యం పాల్గొన్నారు.






## అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా ముత్యాలమ్మ పార్కు

**పలాస, జులై8 (వార్త):** ముత్యాలమ్మ పార్కు అసాంఘిక కార్యకలాపాలకు అడ్డాగా మారింది. సాయంత్రమైతే చాలు కొందరు పార్కు ఆవరణలోకి వెళ్లి మద్యం తాగి చిందులు వేస్తున్నారు. గతంలో వాకర్స్ క్లబ్ ప్రతినిధులు ఈ పార్కుకు అవసరమైన సిమెంట్ బెంచీలు ఏర్పాటు చేశారు. ఉదయం, సాయంత్రం వేళ ఈ పార్కు సందర్శకులతో కిటకిటలాడేది. కొందరు మందుబాబులు ప్రస్తుతం ఈ పార్కును అడ్డాగా చేసుకున్నారు. దీంతో సందర్శకులు పార్కుకు వెళ్లడం లేదు. ఇకనైనా పోలీసు అధికారులు స్పందించి ముత్యాలమ్మ పార్కులో మందుబాబుల ఆగడాలకు అడ్డుకట్ట వేయాలని వాకర్స్ సభ్యులు కోరుతున్నారు.



## రాజశేఖరరెడ్డి విగ్రహానికి నివాళి

**సంతబొమ్మాళి, జులై 8 (వార్త):** దివంగత ముఖ్య మంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతి వేడుకలు సంతబొమ్మాళి మండలంలో సోమవారం ఘనంగా జరిగాయి. మండల కేంద్రం తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో ఉన్నా రాజశేఖరరెడ్డి విగ్రహానికి పిఏసియస్ అధ్యక్షుడు కెల్లి జగన్నాయకులు ఆధ్వర్యంలో పలువురు వైసీపీ నాయకులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. అలాగే నౌపడలో ఉన్న రాజశేఖరరెడ్డి విగ్రహానికి స్థానిక సర్పంచ్ ప్రతినిధి పిలకా రవికుమార్ రెడ్డి ఆధ్వర్యంలో రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ప్రజలు గుండెలలో చిరస్థాయిగా నిలిచిన మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి అని పలువురు నేతలు కొనియాడారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ప్రతినిధులు పొందల రామకృష్ణ, నక్క భీమరావు, కోత సతీష్, సూరాడ రాజారావు, లోపింటి రాములు, నీలాపు లింగరాజు, వైసిపి కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్టేట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్‌గా బోనెల గోపాల్



**పలాస, జులై 8 (వార్త):** రాష్ట్ర ఫార్మసీ ఆఫీసర్ అసోసియేషన్ ఎన్నికలలో ఉత్తరాంధ్ర ప్రతినిధిగా, రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్‌గా బోనెల గోపాల్ ఎన్నికయ్యారు. పలాస మండలం రెంటికోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఫార్మసీ ఆఫీసర్‌గా పనిచేస్తున్నారు. పలాస నియోజకవర్గంలో గ్రీన్ ఆర్మీ అసోసియేషన్ అధ్యక్షులుగా, ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలతో కూడిన ఏపీఎన్జీవో అధ్యక్షుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌదరి పురుషోత్తమ నాయుడు, శ్రీకాకుళం జిల్లా ఫార్మసీ నాయకులు సోమేశ్వరరావు, చక్రవర్తి, సుబ్రహ్మణ్యం, మల్లేశ్వరరావు, విజయ మోహన్, గోవింద నాయుడు, నరసింహారావు, తులసి, దుర్గ జిల్లా ఫార్మసీ ఆఫీసర్స్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## శిరీషమ్మ.. మాట నిలబెట్టుకున్నారు

### మండల తెలుగు యువత అధ్యక్షుడు కిక్కిరి డిల్లేశ్వరరావు

**పలాస, జులై8 (వార్త):** వంశధార ఎడమ కాలువ ద్వారా శివారు ప్రాంతాలకు సాగునీరు అందిస్తానని ఎన్నికల సమాయంలో గౌతు శిరీష మాట ఇచ్చారని.. ఎమ్మెల్యే అయిన వెంటనే ఆ మాటను నిలబెట్టుకున్నారని పలాస మండల తెలుగు యువత అధ్యక్షుడు కిక్కిరి డిల్లేశ్వరరావు అన్నారు. సోమవారం బొడ్డపాడులో ఆయన విలేకరులతో మాట్లాడుతూ గత ఐదేళ్ల పాలనలో వైసిపి పాలకులు సాగునీరు అందించడంలో పూర్తిగా విఫలమయ్యారని, పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష ఇచ్చిన మాట ప్రకారం నెల రోజులు గడవక ముందే శివారు ప్రాంతాలకు సాగునీరు అందించడంలో సఫలీకృతమయ్యారన్నారు. గతంలో మాజీ మంత్రి అప్పలరాజు ముందు రైతులు మొరపెట్టుకున్న శివారు ప్రాంతాలకు సాగునీరు అందించలేదన్నారు. ఇందుకు కృషి చేసిన కేంద్రమంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెం నాయుడు, గౌతు శిరీషల కు రైతుల తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో టిడిపి నేతలు బి దుశాంత్, పి తాతారావు, బి మోహన్, బి కాంతారావు తదితరులు పాల్గొన్నారు.



## వంశధార కాలువ మరమ్మతు పనులకు భూమి పూజ

**సంతబొమ్మాళి, జులై 8 (వార్త):** మరువాడ పంచాయతీలోని 29 ఆర్ వంశధార కాలువకు సర్పంచ్ సూరాడ ధనలక్ష్మి దాసురాజు సోమవారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాలువల్లో యంత్రాలు సాయంతో పనులు, పూడికతీత, గుర్రపుడెక్కలు తొలగించి మరువాడ పంచాయతీ నుంచి లింగూడు టెయిలెండ్ వరకు ఉన్న ప్రతి ఎకరాకు సాగునీరు అందించేందుకు ఇది ఉపయోగపడుతుందన్నారు. గత ఐదేళ్లుగా మండలంలో తీర ప్రాంత శివారు భూములకు సాగునీరు అందించడంలో గత ప్రభుత్వం విఫలమైందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పాటైన నెల రోజుల్లోనే రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చె న్నాయుడు ఆదేశాల మేరకు అధికారులు సాగునీటి కాలువలపై దృష్టి సారించి మరమ్మతులు చేయడంతో రైతులకు ఈ విధంగా మేలు జరుగుతుందన్నారు. సాగునీటి ప్రవాహానికి ఆటంకం లేకుండా పనులు పూర్తి చేయిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లు మెరుగు. నూకయ్య, మైలపల్లి శ్రీరాములు, వార్డ్ మెంబరు గంట భీమారావు, సూరాడ ధనరాజు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, రైతులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## స్టేడియం పునఃనిర్మాణ పనులకు ప్రభుత్వం ఆమోదం



**శ్రీకాకుళం టౌన్, జులై 8 (వార్త):** కోడి రామ్మూర్తి స్టేడియం పునఃనిర్మాణ పనులకు ప్రభుత్వం ఆమోద ముద్ర పడిందని ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా కేంద్రంలోని కోడి రామ్మూర్తి స్టేడియం పనులను గత వైకాపా ప్రభుత్వం పక్కన పెట్టిందన్నారు. స్టేడియం దుస్థితిని ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లడంతో పునః నిర్మాణ పనులకు రీ టెండర్లు పిలవ డం, అవి ఖరారు కావడం జరిగిందని వివరించారు. టెండర్లు ఖరారు కావడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేస్తూ త్వరలోనే పనులు ప్రారంభించి స్టేడియం నిర్మా ణాన్ని పూర్తి చేస్తామని గొండు శంకర్ చెప్పారు.

## ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌ల ఏర్పాటు



**ఇచ్ఛాపురం, జులై8(వార్త):** స్థానిక జెసిఐ క్లబ్ ఆధ్వర్యంలో ఫస్ట్ ఎయిడ్ బాక్స్‌లను ఏర్పాటు చేశారు. సోమవారం సూరంగి రాజా మైదానం, కస్తూరిబా గాంధీ విద్యాలయం, జ్ఞానభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్లో వీటిని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో షణ్ముఖరావు, డిల్లేసు, వెచ్చా సంతోష్, శిరీష, రజిత, పవన్ కుమార్, రూప, రాజ్ కుమార్, నవీన్ కుమార్, కాళ్ల జయదేవ్, స్వరూప్ కుమార్, జోహర్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## మత్స్య, కూర్మావతారంలో జగన్నాథుడు

**హిరమండలం, జులై 8 (వార్త):** జగన్నాధ స్వామి రథా యాత్రలో భాగంగా స్వామి వారు మత్స్య, కూర్మ అవతారాల్లో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. గుండిచా మందిరంలో ఏర్పాటు చేసిన జగన్నాథుడికి భక్తులు భక్తి శ్రద్ధలతో పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు సురేష్ పాడి, శ్రీనివాస పాడీలు ప్రసాదం పంపిణీ చేశారు.



# జడ్యాడలో గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు

**పలాస, జులై8 (వార్త):** కొత్త అగ్రహారం, జడ్యాడ, టెక్కలి పట్నం గ్రామాలకు వంశధార నీరు రావడంతో ఆయా గ్రామస్థుల ఆనందానికి అవధుల్లేకుండా పోయింది. టీడీపీ నాయకులు గంగమ్మ తల్లికి ప్రత్యేక కుంకుమ పూజలు చేసే హారతులు ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ హయాంలో ఒక ఏడాదైన సాగునీరు మా గ్రామాలకు రాలేదన్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రి అచ్చెన్నాయుడు, ఎమ్మెల్యే గౌతు శిరీష పుణ్యాన వంశధార నీరు వచ్చిందని, వారికి రుణపడి ఉంటామన్నారు. పూజా కార్యక్రమంలో టిడిపి నాయకులు మాజీ వైస్ ప్రెసిడెంట్ నల్ల జయలక్ష్మి నారాయణరావు, గండేటి సంజీవరావు, బమ్మిడి రామస్వామి, తమ్మినాన బాబురావు, కందా నీలకంఠం, నల్ల మాధవరావు, కొండ మన్మధరావు, గండేటి బాబురావు బమ్మిడి కాంతారావు కొర్ల సుజాత గంధం లక్ష్మీకాంతం, రాకోటి ఆదిలక్ష్మి, బొకర సుభద్ర, కొమ్మల రాములు, రాకోటి సురేష్, కె.శంకర్, గ్రామస్తులు, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



Printed and published on behalf of CHOWDARI and printed at RTC complex, Arts colleage wall beside, Hodco colony,srikakulam. srikakulam dist. ANDHRAPRADESH STATE 532001 published at RTC complex, Arts colleage wall beside, Hodco colony, Srikakulam dist ANDHRAPRADESH STATE 532001 Editor: Chowdari Pramod E-mail:jatheeyavaartha @gmail.com.cell. 9963063761, 9160000247, RNI/APTEL:016413

## 445 రోజులకు అన్న క్యాంటీన్

శ్రీకాకుళం టౌన్, జులై 8 (వార్త): నగరంలో గొండు శంకర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నా క్యాంటీన్ నిత్య నారాయణ సేవ సోమవారం నాటికి 445వ రోజుకు చేరుకుంది. గత 444 రోజులుగా విరామం లేకుండా మండుటెండలోనూ, భారీ వర్షాల నడుమ నిరాటంకంగా అన్నా క్యాంటీన్ పేదల ఆకలి తీరుస్తూ వస్తోంది. నగరంలోని ఏడురోడ్ల కూడలి, పాత బస్టాండ్ ప్రాంతాల్లో పేదలు, ఆనాధలు, అన్నార్తులకు అండగా నిలుస్తూ రుచికరమైన నాణ్యతతో కూడిన ఆహారం అందజేస్తూ అందరి మన్ననలు పొందుతోంది.



# మీకోసంలో 235 అర్జీల స్వీకరణ



## నిర్ధేశించిన సమయంలో అర్జీలు పరిష్కరించాలి

## జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్

శ్రీకాకుళం, జూలై 08, (వార్త): ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) లో అందిన అర్జీలకు నాణ్యతతో కూడిన సత్వర పరిష్కారాన్ని అందించాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఆదేశించారు. సోమవారం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో పాటు జాయింట్ కలెక్టర్ ఎం నవీన్, జిల్లా రెవిన్యూ అధికారి ఎం.గణపతి రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ రామ్మోహన్ రావు, డిఆర్డిఎ, పి.డి కిరణ్, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి విజ్ఞప్తులు స్వీకరించారు. ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ ధరఖాస్తులను నాణ్యతతోపాటు నిర్ధేశించిన సమయంలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని వివిధ గ్రామాల నుండి వివిధ సమస్యల పరిష్కారం కోసం అర్జీదారులు అందించిన వినతులను పరిశీలించి నాణ్యతతో వాటి పరిష్కారానికి సంబంధించిన అర్జీని వెబ్ సైట్ లో అప్ లోడ్ చేయాలని ఆదేశించారు. అర్జీలను నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని తెలిపారు. ప్రతి సోమవారం జిల్లా, మండల కార్యాలయాల్లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమం అధికారుల సమక్షంలో నిర్వహిస్తారని చెప్పారు. న్యాయ సంబంధమైన సమస్యల అర్జీలను పరిష్కరించడంలో అధికారులు తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి అర్జీని సంబంధిత ప్రధాన అధికారులు వ్యక్తిగతంగా పరిశీలించి ఎండార్స్ మెంట్ ఇవ్వాలని తెలిపారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ(మీకోసం) కార్యక్రమంలో 235 అర్జీలు స్వీకరించడం జరిగింది. ఆఫ్లైన్ ద్వారా 92, ఆన్లైన్ ద్వారా 143 కలిపి మొత్తం 235 దరఖాస్తులు వచ్చాయి. అలాగే ఈ కార్యక్రమంలో ట్రాంజెండర్స్‌కి జిల్లా కలెక్టర్ గుర్తింపు కార్డులు అందజేశారు. హిరమండలం మండలం మర్రిపాడు గ్రామపంచాయతీ, పుట్టిగం గ్రామానికి చెందిన ఆరిక అమరావతి భర్త రామారావు తనకు సంబంధించిన భూములను ఎల్ ఎన్ పేట, గారపాడు గ్రామ కాపురస్తులు గేదెల రమేష్ నాయుడు ఆక్రమించు కొనుటకు ప్రయత్నించుచున్నారని తన భూమి అన్యాక్రాంతం కాకుండా చూడమని కోరుతూ మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు కార్యక్రమంలో అందజేశారు. గార మండలం అంపోలు గ్రామానికి చెందిన చిట్టి శేఖర్ తండ్రి బారిక వాడు (లెట్) తనకు సంబంధించిన 90 సెంట్లు భూమిలో 45 సెంట్లు మాత్రమే తన పేరును ఉన్నదని మిగిలిన 45 సెంట్లు భూమికి సంబంధించి తన పేరున రికార్డు చేయవలసినదిగా కోరుచు దరఖాస్తు అందజేసియున్నారు. గార మండలం బందరువాని పేటకు చెందిన గనగళ్ళ ఈశ్వరరావు తనకు మూడు చక్రాల వాహనం ఇప్పించవలసినదిగా కోరుతూ దరఖాస్తు అందజేసియున్నారు. జీసిగడం మండలం, నడిమి వలస గ్రామానికి చెందిన ఆర్ కళావతి తన తండ్రి గారైన పిన్నింటి సత్యనారాయణ తనకు 0.98సెంట్ల భూమి గిఫ్ట్ రిజిస్ట్రేషన్ చేసియున్నారని ఆ భూమికి సంబందించి మ్యూటిఫికేషన్ నిమిత్తం దరఖాస్తూ చేసుకోగా వి ఆర్ ఓ గారు తిరస్కరించారని తనకు సంబంధించిన భూమిని తన పేరున మ్యూటిఫికేషన్ చేయించమని కోరుతూ దరఖాస్తు అందజేసియున్నారు. ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి అర్జీదారులు తమ సమస్యల పరిష్కారానికి కలెక్టర్ వారికి అర్జీలు సమర్పించారు.

అధికారులు ప్రతికూల వార్తలపై సత్వరం స్పందించాలి

అర్జీల స్వీకరణ కార్యక్రమానికి ముందుగా జిల్లా అధికారులతో జిల్లాలో వివిధ పత్రికలలో ప్రచురితమైన ప్రతికూల వార్తలపై సమీక్షించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రతికూల వార్త అందిన 24 గంటలలో సంబంధిత అధికారులు పూర్తి వివరములతో వివరణ లేదా స్పందన అందజేయాలని ఆదేశించారు.

మీకోసం ప్రజా ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వేదిక కార్యక్రమంలో కెఆర్సి ప్రత్యేక ఉప కలెక్టర్ సుదర్శనదొర, జెడ్పి సిఇఓ వెంకటేశ్వరరావు , జిల్లా వైద్య ఆరోగ్య అధికారిణి బి.మీనాక్షి, డ్వామా పి.డి చిట్టి రాజు, డిసిహెచ్ఎస్ డా.రాజ్యలక్ష్మి, ఇరిగేషన్ ఎస్.ఇ రాంబాబు, జిల్లా ఉద్యాన అధికారి ఆర్.వి ప్రసాద రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సూరిబాబును అభినందించిన విశాఖ జంగమ సభ్యులు



శ్రీకాకుళం టౌన్ జూలై 08,(వార్త): సార్వత్రిక ఎన్నికల్లో టీడీపీ కూటమి తరుపున గెలుపు కోసం నిరంతరం కృషి చేసిన 31వ డివిజన్ టీడీపీ ఇన్‌చార్జ్, జంగమ సాధికారిక రాష్ట్ర డైరెక్టర్ విభూతి సూరిబాబు అందరికి స్పూర్తి నిలుస్తున్నారని విశాఖపట్టణానికి చెందిన ఆయన బంధువర్గం కొనియాడారు. ఈ మేరకు సూరిబాబు బందువర్గం విశాఖ, బీమలి నుంచి శ్రీకాకుళం విచ్చేశారు. ఈసందర్భంగా సూరిబాబు దంపతులకు పుష్పగుచ్ఛం అందజేసి శాలువ కప్పి సత్కరించారు. టీడీపీ కూటమి తరుపున సూరిబాబు అవిశ్రాంతంగా పనిచేశారని గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో ఆయనెప్పుడు తమకు అందుబాటులో లేకపోయేవారని, టీడీపీ కూటమి గెలుపే లక్ష్యంగా పనిచేశారని, పార్టీకి ఆయన ఒక మంచి ఆస్తి అని వారంతా పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తగా ఏమి ఆశించకుండానే ఎన్‌టీఆర్‌పై ఉన్న అభిమానంతో పార్టీకి నిరంతరం సేవలు అందిస్తున్నారని వారంతా కొనియాడారు. ఈ సందర్భంగా సూరిబాబు మాట్లాడుతూ పార్టీ కోసమే పనిచేస్తానని, పార్టీ అంటే తనకు ప్రాణం అని తెలిపారు. సత్కరించిన వారిలో వాండ్రంగి ఉదయ్ భాస్కరరావు, రాణి దంపతులు, వాండ్రంగి కాశీవిశ్వనాద్ శ్యామల దంపతులు, పాలవలస మురళీధర్, రోజా దంపతులు, చంద్రశేఖర్ పాత్రో, ధనలక్ష్మీ దంపతులు ఉన్నారు.

## కాంగ్రెస్ పార్టీ విధేయుడు వైఎస్సార్



శ్రీకాకుళం టౌన్ జూలై 08, (వార్త): కాంగ్రెస్ పార్టీ విధానాల్ని ప్రజల మధ్య అమలు చేసిన నాయకుల్లో మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యులని శ్రీకాకుళం డిసిసి అధ్యక్షులు డాక్టర్ పేడాడ పరమేశ్వరరావు అన్నారు. సంక్షేమం అభివృద్ధి జోడెద్దులుగా పరుగెత్తించి అప్పట్లో కేంద్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతో రాష్ట్రానికి ఫలాలు అందజేసిన మహానాయకుడు వైయస్సార్ అని ఆయన కొనియాడారు. శ్రీకాకుళం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఇందిరా విజ్ఞాన్ భవన్‌లో మాజీ ముఖ్యమంత్రి దివంగత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 75వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. డీసీసీ కార్యాలయ ఆవరణలో గల వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి ఆయన పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక బెహరా మానసిక వికాస కేంద్రంలో విద్యార్థినీ, విద్యార్థులకు వస్త్రాలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలో గాని, దేశంలో గాని సంక్షేమం అభివృద్ధి సమపాళ్ళలో జరగాలాన్నా, మిశ్రమ ఆర్థిక వ్యవస్థ వర్ధిల్లాలన్నా కాంగ్రెస్ పార్టీ పాలన మాత్రమే శరణ్యమని స్పష్టం చేశారు. భారత ప్రధానమంత్రిగా రాహుల్ గాంధీని చూడాలనే డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చివరి కోరిక నెరవేర్చేందుకు తామంతా సైనికులుగా పనిచేస్తామని పరమేశ్వరరావు అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీకాకుళం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దేశెట్టి గోవింద మల్లిబాబు, కాంగ్రెస్ పార్టీ నాయకులు రెల్ల సురేష్, చింతాడ దిలీప్, కొర్రాయి ప్రసాద్, పి.వెంకట్రావు, కూరాకుల వెంకటరావు, రవికుమార్, పేడాడ సూర్యనారాయణ, డి.వెంకట్రావు, టి.వినాయకరావు, ఎం.అప్పన్న, జి.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యవతారంలో జగన్నాథుడు

**శ్రీకాకుళం టౌన్, జులై8 (వార్త):** శ్రీకాకుళం నగరంలోని ఇల్లిసిపురంలో ఉన్న గుండిచా మందిరంలో జగన్నాథ స్వామి మత్స్యవతారంలో సోమవారం భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ ప్రధాన పూజారి సుభాష్ పండా ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారిని పెద్ద ఎత్తున భక్తులు దర్శించుకుని పూజలు చేశారు.



## ప్రజలకు అండ
# తెలుగుదేశం జెండా

## సంక్షేమం, అభివృద్ధే టీడీపీ లక్ష్యం
## ఎమ్మెల్యే గొండు శంకర్



శ్రీకాకుళం టౌన్ జూలై 08, (వార్త): టీడీపీ జెండా అంటే ముందుగా గుర్తుకు వచ్చేది ప్రజల సంక్షేమమని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి నేటి వరకు ప్రజలకు అండగా నిలిచింది టీడీపీయేనని స్పష్టం చేసారు. స్థానిక పెద్ద రెల్లివీధిలో డివిజన్ టీడీపీ నేత జలగడుగుల జగన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శంకర్ ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తెలుగుదేశం పార్టీ జెండాను ఎమ్మెల్యే గొండు శంకర్ సోమవారం ఆవిష్కరించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మ



గౌరవం కోసం నాడు అన్న నందమూరి తారకరామారావు తెలుగుదేశం పార్టీని స్థాపించి సంక్షేమ కార్యక్రమాలకు ఆధ్యునిగా నిలిచారన్నారు. ఆయన అడుగుజాడల్లో నడుస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా ముందుకు వెళుతున్నారని చెప్పారు. పార్టీలో కార్యకర్తల స్థాయి నుంచి ప్రతీ ఒక్కరు పార్టీ లక్ష్యాలకు అనుగుణంగా పనిచేయడం జరుగుతుందన్నారు. పార్టీ విజయం కోసం కృషి చేసిన ప్రతీ ఒక్కరికి గుర్తింపు, తగిన గౌరవం ఉంటుందని అన్నారు. ఆపదలో వున్నవారిని ఆదుకునే దిశగా రక్తదానం నిర్వహించిన యువతను అభినందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, వివిధ డివిజన్ల ఇన్‌చార్జిలు పాల్గొన్నారు.

జాతీయ వార్త
తెలుగు దిన పత్రిక
శ్రీకాకుళం

## వెంకటరమణకు అభినందనలు



శ్రీకాకుళం టౌన్ జూలై 08 (వార్త): టిడిపి పార్టీ అధినేత, రాష్ట్రాభివృద్ధి ప్రధాత నారా చంద్రబాబు నాయుడు గెలుపు కోసం అహర్నిశలు పని చేసిన చీపురుపల్లి అసెంబ్లీ నీయోజక వర్గ టీడీపీ ఎన్నికల పరిశీలుకులు, ఆంధ్రప్రదేశ్ టీడీపీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సవలపురపు వెంకటరమణ మాదిగకు పలువురు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో సవలపురపు శ్రీరామ్, సచివాలయం విఆర్ఓ భాగది మోజెస్ సర్వేయర్ సచివాలయం, నవరి అప్పారావు (రమేష్ ), ట్రాక్ డ్రైవర్, రాజాం నియోజకవర్గం, సంతకవిటి మండలం, వాళ్తేర్ గ్రామం, జి.ఎన్.పురం గ్రామ వాస్తవ్యులు, ఇద్దుమల ఉమా మహేశ్వరరావు, ఆటో డ్రైవర్, శ్రీకాకుళం అసెంబ్లీ నీయోజక వర్గం, అంపోలు పంచాయతీ గ్రామస్తులు పాల్గొన్నారు.

## కాంట్రాక్టర్ కుటుంబానికి రెడ్డి శాంతి పరామర్శ



కొత్తూరు, జూలై 08 (వార్త): పాతపట్నం వైఎస్ఆర్సీపీ మాజీ శాసనసభ్యులు రెడ్డి శాంతి కొత్తూరు మండల కేంద్రంలో నందు ఏ1 కాంట్రాక్టర్ పొగిరి అర్జున్ సోదరి నెయిగాపుల అమ్మన్నమ్మ ఇటీవల స్వర్గస్థులు అయినందున వారి కుటుంబ సభ్యులను కలసి పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో హిరమండలం మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రతినిధి గోగుల వర ప్రసాద్ నాయుడు, లోతుగడ్డ తిరుపతి రావు, కుంటి భద్ర ఎంపీటీసీ ప్రతినిధి అగతముడి నాగేశ్వర రావు, ఎడ్ల గోవింద రావుతో పాటు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళల అభ్యున్నతికై పలు కార్యక్రమాలు




శ్రీకాకుళం, జూలై 8 (వార్త): కేంద్ర ప్రభుత్వం వారి ఆదేశాల మేరకు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం, మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా జిల్లాలో మహిళల అభ్యున్నతికై మిషన్ శక్తి సంకల్ప్ (మహిళా సాధికారత కేంద్రం) మరియు భారతీయ న్యాయ సంహిత మొదలైన వాటి పట్ల అవగాహన కల్పించుటలో భాగంగా ఈ సంవత్సరం 100 రోజుల కార్యాచరణ ప్రణాళికలో భాగంగా జూన్ 21 నుండి అక్టోబరు 4 వరకు క్షేత్ర స్థాయిలో వివిధ వర్గాల వారికి పై అంశాల పట్ల అవగాహనా సదస్సులు, ర్యాలీలు, శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ సంచాలకులు తెలిపారు. పై ఆదేశాల ప్రకారం 100 రోజుల అవగాహనా కార్యక్రమాలకు సంబంధించి సమాచారంతో కూడిన గోడపత్రికను జిల్లా కలక్టరు ఆవిష్కరించారు. ఈ 100 రోజుల కార్యాచరణ ప్రణాళికను అనుసరించి జిల్లా స్థాయి, మండల స్థాయి, ప్రాజెక్టు పరిధిలో కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళాభివృద్ధి మరియు శిశు సంక్షేమం, సాధికారత అధికారిణి శాంతిశ్రీ, నోడల్ అధికారిణి మనెమ్మ, ఆదిలక్ష్మి, రమణ, సీనియర్ సహాయకులు, రామారావు, మెట్ట మహేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రైడే.. డ్రై డే తప్పక పాటించాలి

### జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్



శ్రీకాకుళం, జూలై 8 (వార్త): వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని సీజనల్ వ్యాధులైన మలేరియా, డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, ప్రతీ శుక్రవారం అందరూ విధిగా డ్రై డే పాటించాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ పేర్కొన్నారు. సోమవారం గ్రీవెన్స్ డే సందర్భంగా అధికారులతో ఆయన మాట్లాడారు. జిల్లాలోని అన్ని మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలలో శుక్రవారం తో పాటు ప్రతి మంగళవారం తమ కార్యాలయం లేదా సంస్థల పరిధిలో పారిశుద్ధ్య నిర్వహణకు పెద్దపీట వేయాలని పిలుపునిచ్చారు. పెద్ద ఎత్తున మంగళ, శుక్రవారాలలో నిర్వహించాల్సిన పనులపై ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఆరోగ్యకర సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా ప్రభుత్వ సూచనలను సలహాలను పాటించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలోని కస్తూరిబా పాఠశాలలు, ప్రభుత్వ వసతి గృహాలలో పారిశు ద్ధ్యం పర్యవేక్షించేందుకు ఆయా ఎంపీడీవోలు ప్రత్యేక అధికారులను నియమిం చాలని ఆదేశించారు. కాలువలను రోజూ శుభ్రం చేయాలని, ఎక్కడా చెత్త కనిపించకూడదని, ఎప్పటికప్పుడు చెత్తను డంపింగ్ యార్డుకు తరలించాలన్నారు.

## పూరి జగన్నాథ రథయాత్రకు స్పెషల్ లగ్జరీ బస్సులు




శ్రీకాకుళం, జూలై 8 (వార్త): మొట్టమొదటిసారిగా శ్రీకాకుళం జిల్లా కేంద్రం నుండి ప్రపంచంలో అతి ప్రాముఖ్యత కలిగిన రథయాత్ర జరుగు పుణ్య క్షేత్రమైన పూరికి ప్రత్యేక సూపర్ లగ్జరీ బస్సులు నడుపుతున్నట్లు జిల్లా ప్రజా రవాణా అధికారి ఏ.విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా కరపత్రాలను, బ్యానర్లను పి.బి మల్లికార్జున రాజు, డిపో మేనేజర్ శ్రీకాకుళం-1వ డిపో, కె.రవిశంకర శర్మ, డిపో మేనేజర్, శ్రీకాకుళం-2వ డిపో, వెదుళ్ళ రమేష్, అసిస్టెంట్ మేనేజర్ రాజు, ఇజాజ్ తోటయ్య, సిమ్మయ్య ట్రాఫిక్ సూపర్వైజర్లు పాల్గొన్నారు. 13వ తేదీ శనివారం శ్రీకాకుళం నుండి పూరి రథయాత్ర సందర్భంగా ఆర్టీసీ వారు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు విజయ్‌కుమార్ తెలిపారు. ఈ యాత్రా ప్రత్యేక బస్సు ఈ నెల 13వ తేదీ రాత్రి 8.00 గంటలకు శ్రీకాకుళం బస్ స్టేషన్ నుండి



బయలుదేరి 14వ తేదీ ఉదయం 5.00 గంటలకు పూరికి చేరుతుందన్నారు. శ్రీ జగన్నాథస్వామిని దర్శింపజేసి మధ్యాహ్నం రెండు గంటలకు పూరిలో బయలుదేరి కోణార్క్ సాయింత్రం 3.30లకు వెళ్లి, సూర్య దేవాలయాన్ని దర్శింపచేసి మరలా సాయంత్రం 6.00 గంటలకు కోణార్క్‌లో బయలుదేరి మరుసటి దినం ఉదయం 6.00 గంటలకు శ్రీకాకుళం చేర్చబడుతుందన్నారు. యాత్రకు సంబంధించి మనిషి ఒక్కంటికి టిక్కెట్ ధర 2,200/-గా నిర్ణయించడమైందన్నారు. ఆన్‌లైన్ ద్వారా కూడా టిక్కెట్లు బుక్ చేసుకునే సౌకర్యం ఉందని, www.apsrtconline.in బుక్ చేసుకో వచ్చన్నారు. మరిన్ని వివరాలకు 7382921647, 9959225608, 9959225609, 7382917289 సంప్రదించాలన్నారు.

## కందిపప్పు@160



శ్రీకాకుళం టౌన్ జూలై 08, (వార్త): సామాన్యులకు ఊరటనిచ్చేలా కందిపప్పును సబ్సిడీ ధరకు అందిస్తున్నామని, ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే గొండు శంకర్ పేర్కొన్నారు. స్థానిక ఇల్లిసిపురం రైతు బజార్లో సబ్సిడీ కందిపప్పు విక్రయ కేంద్రంలో ఆమ్మకాలను సోమవారం అయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఆకాశాన్ని అంటుతున్న నిత్యావసర ధరల నుంచి సామాన్యుడికి ఊరట కల్పించే దిశగా కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో 200 రూపాయల వరకు ఉన్న కందిపప్పును సబ్సిడీ ధరకు 160 రూపాయలకే అందజేయడం జరుగుతుందని వెల్లడించారు. ఇందుకు గాను పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో రైతు బజార్లో రెండు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఎన్డీయే ప్రభుత్వం సామాన్యుల ప్రభుత్వమని

## రైతు బజార్లో ప్రత్యేక కౌంటర్లు సద్వినియోగం చేసుకోవాలన్న గొండు ఎమ్మెల్యే శంకర్



పేర్కొంటూ, నిత్యావసరాల ధరలు పెరిగిన సందర్భంలో ఏ ప్రభుత్వం సబ్సిడీపై సరుకులు అందించలేదని అన్నారు. ప్రజల సంక్షేమానికి తమ ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, అందులో భాగంగానే సబ్సిడీ కందిపప్పు విక్రయాలు ప్రారంభిం చామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పౌర సరఫరాల శాఖ అధికారులు, రైతు బజార్ సిబ్బంది, టీడీపీ నాయకులు, వివిధ డివిజన్ ఇంచార్జిలు, రైతులు, కొనుగోలుదారులు పాల్గొన్నారు.

## అపర భగీరథుడు వైఎస్సార్

### ఘనంగా మహానేత 75వ జయంతి వేడుకలు



కొత్తూరు, జూలై 08(వార్త): తెలుగు నేలపై సంక్షేమ పునాదులు నిర్మించి ప్రజల గుండెల్లో చెదరని జ్ఞాపకంగా నిలిచిపోయిన మాట తప్పని, మడమ తిప్పని యోధుడు, అపర భగీరథుడు, రైతు బాంధవుడు అంటూ రెండు తెలుగు రాష్ట్రాల ప్రజల మనసుల్లో నిలిచిన మహానేత దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.యస్ రాజశేఖరరెడ్డి 75వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాతపట్నం నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు రెడ్డి శాంతి కొత్తూరు మండల వైయస్సార్సీపీ శ్రేణులతో కలసి మండల కేంద్రంలోని స్థానిక వైయస్సార్ విగ్రహానికి పూలమాల వేసి ఆ మహనీయునికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆ మహానేత కీర్తిని గుర్తుచేశారు.

ఈ కార్యక్రమంలో భాగంగా కేక్ కట్ చేసి పలువురికి పంచిపెట్టారు. అలాగే ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులగు పండ్లు పంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోగుల వరప్రసాద్ నాయుడు,జడ్డు నాయుడు, తిరుపతిరావు, వడమ శ్రీనివాస్ మొదలగు వైఎస్సార్సీపీ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.